అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు : 04

# పల్లె నివాసానికి విచ్చేసిన హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

- హిందూపురం పార్లమెంట్ నూతన అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి
- టీడీపీని అందరం కలసి కట్టుగా బలోపేతం చేద్దాం
- 2029 ఎన్నికల్లో మళ్ళీ టీడీపీని అధికారంలోకి తీసుకొద్దాంనూతన టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు




హిందూపురం పార్లమెంట్ నూతన అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి

**అనంతపురం: డిసెంబర్ 22, (ప్రభాతవార్త బ్యూరో)**

హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సోమవారం అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పల్లె నివాసానికి విచ్చేసిన హిందూపురం పార్లమెంట్ నూతన అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారు ఎమ్మెస్ రాజుకు పూల మొక్క అందించి అపూర్వ స్వాగతం పలికారు. నూతనంగా ఎన్నికైన హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్ రాజు ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు మరియు, పివికెకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. హిందూపురం పార్లమెంట్ నియోజవర్గం లో టీడీపీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని నూతన అధ్యక్షులుగా ఎన్నికైన హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మీ నాయకత్వంలో హిందూపురం పార్లమెంట్ లోని అన్ని స్థానాలు కూటమి పార్టీల అభ్యర్థులు విజయం సాధించేలా సమన్వయంతో ముందుకు ఈవెళ్లాలని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి నూతన అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు సూచించారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు హిందూపురం ఎంపీ స్థానాన్ని 2029 ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మళ్లీ తెలుగుదేశం పార్టీని 2029 లో అధికారంలోకి తీసుకొచ్చేలా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా బాగా పని చేద్దామని నూతన టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పుట్టపర్తి నియోజవర్గంలోని పలువురు టీడీపీ నాయకులు ఓడి చెరువు ,ఆమడ గూరు మండలాల టీడీపీ కన్వీనర్లు శెట్టివారి జయచంద్ర,గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్ లు హిందూపురం పార్లమెంటు నూతన టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు కు పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు రాయల మురళి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టూటౌన్ సిఐపై నిందితుడు దేవరకొండ అజయ్ కత్తితో దాడి

## నిందితుడిపై సిఐ రెండు రౌండ్‌లు కాల్పులు



నిందితుడు కత్తితో దాడి చేయడంతో గాయపడ్డ సీఐ శ్రీకాంత్ యాదవ్.



నిందితుడు పై సీఐ కాల్పులు జరపడంతో గాయపడ్డ దేవరకొండ అజయ్

**అనంతపురం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

అనంతనగరంలోని విద్యుత్ సర్కిల్ లో ఆదివారం రాత్రి మద్యం తాగి దేవరకొండ అజయ్ ఒకరిపై కత్తితో దాడిచేయడంతో బాధితుడి ఫిర్యాదు చేయడంతో ఆయన ఫిర్యాదు మేరకు టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ కేసు నమోదు చేసి నిందితుడు దేవరకొండ అజయ్ గాలించడంతో అజయ్ అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఉన్నారన్న సమాచారంతో అక్కడకు తన సిబ్బంది తో వెళ్లిన అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్ పట్టుకునేందుకు వెళ్లిన సీఐ శ్రీకాంత్ యాదవ్ పై కత్తితో దేవరకొండ అజయ్ దాడి చేయడంతో గాయపడిన సి ఐ వెంటనే తేరుకుని నిందితుడు అయినా దేవరకొండ అజయ్ పై రెండు రౌండ్లు కాల్పులు జరిపి నిందితుడుని అదుపులోకి తీసుకుని, నిందితుడితో పాటు సి ఐ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకున్నారు.

# లక్ష్యాలను సాధించుకునే శక్తి యువతలోనే ఉంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త**

అత్యున్నత శిఖరాలను అధిరోహించగల శక్తి మీలోనూ ఉందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... శారీరక శ్రమ కంటే మేధస్సుకు చాలా విలువ ఉందని పేర్కొన్నారు. ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం సాగించిన పలువురు వారికున్న తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డవారు ఉన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాలలోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారున్నారు. అలాంటి వారి జీవన విధానాన్ని, గమనాన్ని, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసు కోవచ్చన్నారు. నేడు ఇంటర్నెట్ సేవలు అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా వారి గురించి తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి వీలవుతుందన్నారు. వారు అంత గొప్పగా ఎలా ఎదగగలిగారన్నది వారి జీవిత చరిత్రను చదవగలిగితే స్ఫూర్తి పొందటానికి వీలవుతుందన్నారు. మన వేదాల్లో సాధారణ భాష లేకపోవడం వల్ల అందులోని చాలా విషయాలను అవగాహన చేసుకోలేకపోతున్నామన్నారు. కానీ వారు సాధించిన విజయాలన్నీ అక్షరబద్ధమై ఉన్నాయన్నారు. ఎందులో రాణించగలమో ప్రతి ఒక్కరూ నిర్ధారించుకొని ఆ విషయంపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చనీ విశదీకరించారు. అందులోనే మరింత లోతైన అధ్యయనం చేయడం వల్ల మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల లో పారిశుద్ధ్య కార్మికుడు హత్య

- నరికి చంపి ఆపై ఊరి - నడిబొడ్డున అర కిలోమీటర్ నడిచి పోలీసులకు చిక్కిన వైనం - పోలీస్ స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన
- న్యాయం చేస్తామంటూ సీఐ శేఖర్ హామీ..... - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ బృందం





దారుణంగా హత్య చేసిన దృశ్యం, హత్యకు గురైన పరిశుద్ధ కార్మికుడు (ఫైల్‌ఫోటో), హత్య జరిగిన తీరును పరిశీలిస్తున్న సీఐ శేఖర్.

**గోరంట్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త.**

మనసులో నాటుకుపోయిన పగ ఏంటో తెలియదు వ్యక్తిని చంపాలన కోరిక మాత్రం అతని మనసులో నాటుకు పోయినట్లుగా వేట కొడవలిని తీసుకొని అమ్మవారిముందు పూజించి ఆ కొడవలి కి బోట్లుపెట్టి తనఇంటి ముందు వరండాలో మంచంపై నిద్రిస్తున్న ఒక పంచాయతీ కార్మికుల్ని వేట కొడవలితో అతి దారుణంగా కోబలి అంటూ నరికినసంఘటన పట్టణంలో ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసింది. ఇలాంటి సంఘటనే గోరంట్ల పట్టణంలోని రాజీవ్‌కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. ఈసంఘటనలో గోరంట్ల మేజర్ పంచాయతీలో పారిశుద్ధ కార్మిక డ్రైవర్గా పనిచేస్తున్న వాల్మీకి చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. హత్యకు కారణమైన చాకలి నాగరాజు పోలీసులకు ఉన్నారు. మృతునికి భార్య పుష్పవతి తోపాటు ముగ్గురుకుమార్తెలైన లీలావతి,ప్రభావతి, గంగోత్రి లు ఉన్నారు. స్థానికులు,పోలీసుల తెలిపిన వివరాలమేరకు ఇలాఉన్నాయి. మృతుడు చంద్రశేఖర్ స్థానికంగా రాజీవ్ కాలనీలో సొంత నివాసం ఏర్పాటు పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇదే మండలంలోని కరావులపల్లి గ్రామానికి చెందిన చాకలి నాగరాజు కొన్ని సంవత్సరాల క్రితం మృతుడి నివాసముండే అదే వీధిలో అదే ఇంటి ముందు సొంత ఇల్లు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటూ కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత ఆరు నెలల క్రితం చాకలినాగరాజును తన భార్య వదిలిపెట్టి వెళ్ళిపోయిందని అప్పటినుంచి ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాడని కొంత మానసిక స్థితి సరిగా లేనట్లుగా స్థానికులు చెప్తున్నారు.అయితే తన భార్య వెళ్ళిపోవడానికి మృతి చెందిన వ్యక్తి కారణమని తన భార్యతో వివాహేతర సంబంధం ఉన్నట్లు అతనిలో బలమైన అనుమానం నాటుకు పోయిందని ఆ కోవలోనే ఈ సంఘటన జరిగి ఉందా లేక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే నిందితుడు నాగరాజు చంద్రశేఖర్ ను హత్య చేసే ఇకముందు తమ దగ్గర ఉన్న వేటకుడవల్లిని ఒక అమ్మవారి గుడి అక్కడ అక్కడ వెలికి పదును పెట్టి పసుపు కుంకం అందించి అక్కడి నుంచి వచ్చి మృతుడు చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో మంచం మీద నిద్రిస్తుండగా కొ బలి అంటూ అనే విధంగా విచక్షణారహితంగా తలపై వేటకుడవలితో నరకడంతో నిద్రిస్తున్న చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అయితే నిందితుడు నాగరాజు రక్తంతో కూడుకున్న కొడవలిని చేత పట్టుకొని బయట తారసపడిన మృతుని కుమార్తెకు ఆ కొడవలిని చూపించి ప్రధాన రహదారి కుండా దాదాపు అర కిలోమీటర్ మేరా పట్టణంలోని బస్టాండ్ వద్ద వరకు రోడ్డుపై నడుచుకుంటూ వచ్చిన సందర్భంలో స్థానిక పోలీసులు అతని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సమాచారం తెలుసుకున్న సీఐ బోయ శేఖర్ తన సిబ్బందితో సంఘటన స్థలం వద్దకు చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించి వివరాలు నమోదు చేసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడి పలు విషయాలు రికార్డు చేసుకుంటూ అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండకు తరలించా రు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలుగు తమ్ముళ్లు.. హత్య జరిగిన సంఘటన సమాచారాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, అచ్యుత్ నాయుడు, జీనం నరేష్, రవీంద్ర నాయక్, నిడిమామిడప్ప, పసుపులేటి శ్రీనివాసులు, ప్రకాష్ నాయుడు, కురుబ మల్లికార్జున, స్థానిక నాయకులు సద్దాం, మల్లికార్జున తదితరులు బాధితు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.ఈ నేపథ్యంలో క్షణికా వేశానికి లోనైనా బాధిత కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని హత్యకు కారణమైన వ్యక్తిని బయటికి పంపించాలని హత్యకు హత్యతోనే సమాధానం చెబుతామని ఆందోళన చేపట్టగా వారితో సీఐ బోయ శేఖర్ చర్చలు జరిపి శాంతింప చేసి పంపించి వేయడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. మృతుని కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసుల దర్యాప్తులో వాస్తవ విషయాలు తెలియాల్సి ఉంది.

# జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

-వేడుకలకు హాజరైన క్రైస్తవులకు ప్రేమ విందు -ఏసుక్రీస్తు బోధనలు ప్రజలు ఆచరిస్తే ప్రపంచమంతా శాంతిమయం అవుతుంది -పాస్టర్ జోయల్ ఎన్ బాబ్




హాజరైన వారితో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ,కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన పాస్టర్ జోయల్ ఎన్ బాబ్‌తో పాటు తాడిపత్రిలో ఉన్న 60 చర్చిల ఫాదర్లు, దాదాపు 6 వేల మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి క్రైస్తవుల వద్దకు వెళ్లి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి తదితర బోధనలతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాస్టర్ జోయల్ ఎన్ బాబ్ మాట్లాడుతూ జె.సి సోదరుల ఆధ్వర్యంలో దాదాపు 11 సంవత్సరాలుగా అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. హాజరైన వారికి ఏసుక్రీస్తు యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రజలు ఆచరిస్తే ప్రపంచమంతా శాంతిమయం అవుతుందన్నారు. ఆయన ప్రపంచానికి క్రైస్తవ మతం ద్వారా ప్రజలు శాంతి సౌభాగ్యాలతో ఉండే విధంగా బోధించారని పేర్కొన్నారు. క్రిస్మస్ యొక్క విశిష్టత గొప్పతనం గురించి హాజరైన వారికి పలు ఉదాహరణలతో అర్థమయ్యే విధంగా ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. హాజరైన వారికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, టిడిపి నాయకులు ప్రేమ విందును ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు.

# పోలీసుల హైడ్రామా మధ్య అరెస్టు చేసిన వ్యక్తులను రిమాండ్

- ప్రేక్షక పాత్ర వహించిన వైసీపీ నాయకులు - రిమాండ్కు తరలిస్తున్న పోలీసులను అడ్డుకోకపోయిన నాయకులు




అరెస్ట్ చేసిన వారిని రిమాండ్ కు తరలిస్తున్న దృశ్యం ,అరెస్ట్ చేసిన వారి బంధువులు రోదిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 22 ప్రభాతవార్త**

వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం బ్రహ్మసముద్రం మండలం బొమ్మ గాని పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలలో భాగంగా జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ముందు పొట్టేలు కొట్టి జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసి రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం ఫోటోలు వీడియోలను సామాజిక మాధ్యమాలలో పంపడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీడియోలో పోస్టులు పంపిన వ్యక్తులను బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ ఆదివారం అర్ధరాత్రి బొమ్మగానిపల్లి సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి పలువురు కార్యకర్తలను అరెస్ట్ చేసిన ఎస్సై నరేంద్ర కుమార్ బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్ కు తరలించారు విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు చేరుకొన్నారు విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు ప్రత్యేక బలగాలను. పలువురు ఎస్సైలు సీఐలను బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్కు పంపించిన ఉన్నతాధికారులు. వైసిపి నాయకులకు స్టేషన్ బెయిల్ ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి అరెస్ట్ చేసిన వ్యక్తులను మధ్యాహ్నం మూడు గంటలకు కళ్యాణదుర్గం డిఎస్పీ ఆఫీస్ కు రిమాండ్ కు తరలించారు. స్టేషన్ బెయిల్ ఇప్పిస్తామని చెప్పిన పోలీసులపై కుటుంబ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మండిపడి కుటుంబ సభ్యుల శాపనార్థాల మధ్య అరెస్ట్ చేసిన వ్యక్తులను రిమాండ్ కు తరలించారు గతంలో విజయోత్సవాలలో భాగంగా పొట్టేలు బలి ఇచ్చి విజయోత్సవాలు జరుపుకుంటే లేని తప్పు మా కుటుంబ సభ్యులు ఏమి చేశారని అధికారం ఉందని ఎంతకైనా దిగజారుతారా అని కుటుంబ సభ్యుల ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన పలువురు నాయకులు కార్యకర్తల అరెస్టు చేస్తే పట్టించుకునే వారే కరువయ్యారని అక్కడికి వచ్చిన కార్యకర్తలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు పోలీసుల హైడ్రామా మధ్య వైసిపి కార్యకర్తలను రిమాండ్ కు తరలించడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.



పోలీసుల బందోబస్తు మధ్య రిమాండ్కు తరలింపు దృశ్యం

# ఫైల్లూ కదలవు...పనులూ జరగవు...!

- నిస్తేజంలో కూటమి పార్టీల కార్యకర్తలు..! - హామీలతో సరిపెడుతున్న నాయకులు...!

**ధర్మవరం,డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు తో టీడీపీ, బీజేపీ,జనసేన, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, సంతోషం పొంగుకొచ్చింది. నూతన ప్రభుత్వ ఏర్పాటుతో వారి కష్టాలు తొలగిపోతాయి అనుకున్న తరుణంలో ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీల నాయకులు తమ కార్యకర్తలకు ఇచ్చే గుర్తింపు గాని,వారు అడిగిన పనులు ఇటు రెవెన్యూ శాఖలోను, అటు మున్సిపాలిటీల్లోనూ పనులు చేసిపెట్టడంలో చొరవ,చలనం గాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కూటమి కార్యకర్తలు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కూటమి ఏర్పాటులో భాగంగా బిజెపి అభ్యర్థులు పోటీ చేసి గెలిచిన నియోజకవర్గాల్లో కూటమి కార్యకర్తల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని చెప్పవచ్చు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆది నుండి టిడిపికి మంచిపట్టున్న నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటి. కూటమి పొత్తులో భాగంగా ఈ ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించగా అత్యధిక మెజార్టీతో బిజెపి పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భారీ మెజార్టీతోనే గెలుపొంది మంత్రి పదవి సైతం చేపట్టాడు.దీంతో ఈ మూడు పార్టీల కూటమి కార్యకర్తలు ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తమ సమస్యలు చెప్పుకోవాలా... లేక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తమ సమస్యలు పరిష్కారం చూపుతారారా అన్నది అర్థం కాక పరిటాల శ్రీరామ్ వద్దకు ఒకసారి, బీజేపీ నాయకుల వద్దకు ఒకసారి వెళ్లి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. అయితే ఎవరికి చెప్పుకున్నా తమ సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయని పరిస్థితి అర్థం కాక నిస్తేజంలో నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయోమయంతో ఆవేదన చెందుతున్నారు. కూటమి గెలుపుకోసం మూడుపార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసినా గెలుపు తరువాత తమ సమస్యలు గానీ పనులు గాని పరిష్కరించుకునేందుకు ఎవరి వద్దకు వెలితే సక్రమంగా పనులు జరుగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో మూడు పార్టీల నాయకులకు సమన్వయం మెండుగా ఉన్నప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల సమస్యల వద్దకు వచ్చేటప్పటికి క్షేత్రస్థాయిలో సమన్వయంగా పనులు జరగడం లేదని అర్థమవుతోంది. పై స్థాయిలో నాయకులు వారి పనులు చక్కబెట్టుకుంటుండగా క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల కార్యకర్తలకు ఎటువంటి పనులు జరగడం లేదని అధికారుల వద్దకు ప్రదక్షిణలు చేయాల్సిందే తప్ప పనులు మాత్రం జరగడంలేదని తమ నాయకుల పై నిష్టూరం వెళ్లగక్కుతున్నారు. తమ పనులు చేసుకోవాలంటే ఎట్లాగైనా బిజెపి నాయకుల వద్దకి వెళ్లాల్సిందే కాబట్టి పార్టీని మారితే సరిపోతుందని పార్టీ కండువాని సైతం మార్చి బిజెపిలోకి చేరిపోయారు కొంతమంది టీడీపీ కార్యకర్తలు. ఇక ప్రతిపక్ష పార్టీలో ఉన్న వైసీపీ నాయకులు మరి కొంతమంది ఉన్న ఆస్తులు కాపాడుకునేందు కోసమో, లేక పనులు చేసుకోవచ్చన్న ఆశతోనో వైసీపీ పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకొని హడావిడిగా నాయకుల వద్దకు, వారు చేసే పార్టీ కార్యక్రమాలకు పరుగులు పెడుతున్నారు. అయితే అధికారం కూటమిలో ఓ పార్టీ నాయకుడిది కావడం, మరో పార్టీ నాయకుడికి తమ పార్టీ అధికారం ఉన్నప్పటికీ తన చేతిలో అధికారం లేక కార్యకర్తలు,నాయకులు అడిగిన పనులు చేసి పెట్టలేక తమ అనుకున్న వారి పనులు మాత్రమే జరుపుకుంటూ ధర్మవరం నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు కూటమి పార్టీ నాయకులు. కూటమి ఏర్పాటుతో తమ సమస్యలు తీరుతాయని ఎదురుచూసిన కూటమి కార్యకర్తలకు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయి నిచ్చేస్టులై నిస్తేజంలో మునిగిపోయారని చెప్పవచ్చు. రెవెన్యూ పనులు కోసం అధికారులకు కూటమి కార్యకర్తలు ఇచ్చిన దస్త్రాలను టేబుల్ పై ఉంచుకుంటున్నారే గాని పనులు మాత్రం చేయడం లేదని,కాల్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడమే తప్ప రెవెన్యూ పనులు జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఏ నాయకుడు ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో అర్థం గాక అయోమయంలో మునిగిపోతున్నారు కూటమి కార్యకర్తలు. ఇక ధర్మవరం మున్సిపాలిటీలో అధికారుల పరిస్థితి చూస్తే కూటమి పార్టీ నాయకుల కంటే వీరి రాజకీయ క్రీడలే అధికంగా ఉన్నాయని అనిపిస్తోంది. కూటమిలో ఓ పార్టీ నాయకులు పనుల నిమిత్తం మున్సిపల్ అధికారుల వద్దకు వెళితే మిగిలిన రెండు పార్టీల నాయకులపై చెప్పి ఆ పనులను చేయకుండా కుంటి సాకులు చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి నాయకులు,కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీలోని మూడు పార్టీల పెద్ద నాయకులకు నిజంగానే సమన్వయం ఉందా లేక తమ పనులు చక్క పెట్టాల్సి వస్తుందని కార్యకర్తలకు సాకులు చెబుతున్నారా అని కూటమి కార్యకర్తలు అర్థం కాక జుట్టు పీక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీ నాయకుల మధ్య సమన్వయం ఉంటే మున్సిపల్ సిబ్బందితో వీధుల్లో చెత్తకుప్పలు ఎత్తించడానికి, మురుగు కాలువలు శుభ్రం చేయించడానికి వెళ్లి నియోజకవర్గ స్థాయి నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని కూటమి కార్యకర్తలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి పార్టీ నాయకులలో మార్పు వచ్చి కూటమి కార్యకర్తలకు పనులు చేసి పెట్టి న్యాయం జరిగేలా చూడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# పాత రెవెన్యూ భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు

డి.హిరెహాళ్ డిసెంబరు 22 ప్రభాతవార్త



కొత్త పోలీస్ స్టేషన్ భవనంకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పోలీస్ స్టేషన్ ను పై అధికారులు ఆదేశాల మేరకు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి పాత రెవిన్యూ భవనంలోకి మార్చి కార్యకలాపాలు చేపట్టారు. సోమవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలో ఎస్ ఐ తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాస్ నాయక్, తమ సిబ్బందితో కలిసి పాత రెవిన్యూ భవనంలో పూజలు నిర్వహించి పాలన పరమైన విధులను చేపట్టారు. 150ఎ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పోలీస్ స్టేషన్ భవన ప్రాంతంలో రహదారి వెళ్తుండడంతో పోలీస్ స్టేషన్ ను మార్పు చేయాల్సిన



పోలీస్ స్టేషన్ భవనం ఆవరణను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడాల హనుమంతరెడ్డి పరిశీలించి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణంకు స్థల సేకరణ తదితర అంశాల్లో తెలుగుదేశం పార్టీ సహకరిస్తుందని తెలిపారు. వివిధ సమస్యలు, ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్ కు వచ్చే మండల ప్రజలు పాత రెవెన్యూ కార్యాలయం భవనంకు విచ్చేసి తమ సమస్యలను విన్నవించుకొని పరిష్కరించుకోవాలని ఎస్ ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మొండి మల్లికార్జున, జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగళ్ళి పుష్పావతి, తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు, తెదేపా నాయకులు భీమరెడ్డి, బోయ నాగయ్య, గోవిందరెడ్డి, బసిరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

కనేకల్లు డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఎంపీడీవోకి వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ధర్నా నిర్వహించారు అనంతరం ఎంపీడీవో విజయసింహారెడ్డికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పేరు మాట్లాడుతూ ప్రభుత్వం కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడుమన భారత దేశంలో గ్రామాలలో ఉపాధి లేక వలసలు పోతున్న సమయంలోఅప్పట్లో సిపిఐ పార్టీ పార్లమెంట్లో పేద ప్రజల కూలీలకు ఉపాధి లేక ఆకలితో అలమటిస్తుంటే తక్షణమే గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంట్లో పోరాడి ఆ ప్రభుత్వం నుండి జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంఈ పేరు పెట్టాలని అప్పట్లో సిపిఐ పార్టీ వామపక్షాలతో సంప్రదింపులు చేసి ఆపేరును పార్లమెంట్లో రాజ్యసభలో ఆచట్టం చేసి ఉపాధి కల్పించారు. ప్రస్తుతం ఎన్డీఏ మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు తొలగించి కొత్త పేరు తెరపైకి తేవడం దాని పేరు విబిజిరామ్ అనే పేరు పైన ఉపాధి చట్టం పార్లమెంట్లో బిల్లును ప్రవేశం పెట్టారు ఆబిల్లుకు ఆమోదించాలని గౌరవ పార్లమెంట్ స్పీకర్ని బిజెపి కోరగా ఆబిల్లుకు ఆ పేరుకు పార్లమెంట్లో వామపక్షాలు ప్రజాసంఘాలుఆ బిల్లుకువ్యతిరేకించడం జరిగింది అన్నారు.ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం వామపక్షాల ఆమోదం పొందకుండా వారికి మిత్రపక్షాల ఎంపీలు ఉన్నందున మొండి వైఖరిగా వారు పెట్టిన బిల్లును ఏకపక్షంగా ఆమోదం పొందారు కాబట్టి ఆబిల్లును రాజ్యసభకి పంపించే సమయంలో రాజ్యసభలో బిజెపికి మెజార్టీ లేనందున అక్కడ ఆ బిల్లును వ్యతిరేకించడం జరిగింది. కాబట్టి ఆబిల్లు తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీగా వామపక్షాలు తరుపునడిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం గౌస్ పేరు ఇన్సాఫ్ కమిటీ ఎస్బిటి నెంబర్ కాకడి జిలాన్ సీనియర్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ తిప్పేస్వామి దాదా పీర్ ఆసిఫ్ దేవరాజ్ రవి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల సహకార దర్శి శర్మాస్ బి పద్మ మండల కోశాధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి ఉన్నతాధికారులకు పట్టదా

### ఇద్దరు అధికారులు సెలవు పై వెళ్లడం పై విమర్శలు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఎంపీడీవో కార్యాలయం

మండల అభివృద్ధిలో కీలకపాత్ర వహించనున్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి. ఈవోపీ ఆర్డి సెలవు పై వెళ్లడంతో మండల అభివృద్ధి ఉన్నతాధికారులకు పట్టదా అని ప్రజల విమర్శించుకుంటున్నారు. ఐదు రోజుల క్రితం ఎంపీడీవో సెలవు పై వెళ్లారు అనంతరం పిఒపిఆర్డి ఎంపీడీవో సెలవు పెట్టిన రెండు రోజులకే ఈఒపిఆర్డి సెలవు పై వెళ్లడంపై అనేక విమర్శలకు తావిస్తున్నాయి మండల అభివృద్ధిపై ముఖ్యపాత్ర వహించాల్సిన అధికారులే సెలవు పై వెళ్లడంతో ఎంపీడీవో కార్యాలయంలోఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇద్దరు అధికారులకు సెలవు మంజూరు చేసిన ఉన్నతాధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించాలన్న ఉద్దేశం లేకుండా మండల అభివృద్ధి ఉన్నతాధికారులకు పట్టదా అన్నట్టు ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

# నేడు శ్రీ రాజేశ్వరిదేవి పారాయణ హోమం

రాయదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విప్లమలై విశిష్ట అద్వైత విశ్వశాంతి ఆశ్రమం నందు నేడు అనగా మంగళవారం శ్రీ రాజేశ్వరి దేవి పారాయణ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా స్వామివారి మాట్లాడుతూ హోమం మంటపంలో శ్రీ చక్ర పరివేష్టిత మణిమయ మంటప మాత సహస్ర దేవత అభి వరప్రదాత శ్రీ రాజరాజేశ్వరి పారాయణ సామూహికంగా నిర్వహిస్తున్నట్లు అనంతరం, పూర్ణాహుతి,మహా మంగళహారతి తీర్థప్రసాదాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు కావున భక్తాదులు ఈకార్యక్రమంలో పాల్గొని శ్రీ రాజేశ్వరి దేవి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# మంత్రిని కలిసిన టిడిపి జిల్లా కార్యదర్శి

హిందూపురం టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



మంత్రి సవితమ్మను సన్మానిస్తున్న హనుమయ్య

తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీగా ఇటీవల నియమితులైన పరిగి కి చెందిన వడ్డే హనుమయ్య సోమవారం విజయవాడలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనను తెలుగుదేశం పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించేందుకు కృషిచేసిన మంత్రి సవితమ్మకు, నాయకులకు పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తానని తనపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన వడ్డే హనుమయ్యకు తెలుగుదేశం పార్టీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు

### ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

### టిడిపి, జనసేన బిల్లు ఆమోదంపై పై తక్షణం స్పందించాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

కళ్యాణదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఆర్డిఓ వసంతబాబుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ ఫర్ గ్యారెంటీ రోజ్ గార్, మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తీసుకువచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని, ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ హెచ్చరించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్త బిల్లును తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి కళ్యాణదుర్గం ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి బిల్లును ఆమోదించడం దుర్మార్గమని, బిజెపి ప్రభుత్వం మహాత్ముని అవమానించడమే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించింది అన్నారు. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్లు అమలుపై తక్షణం స్పందించాలని వారు అన్నారు. 90 శాతం కేంద్రం 10 రాష్ట్రం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలనే నిబంధన తొలగించి, రాష్ట్రాలపై భారం మోపడానికి ప్రయత్నించడం సరికాదన్నారు.సగటు వేతనాన్ని 260 నుండి 240 రూపాయలకు తగ్గించడం ఉపాధి కూలీలను దగా చేయడమే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న టిడిపి జనసేన స్పందించకపోవడం దుర్మార్గమని, చట్టం నిర్వీర్యం పై బాధ్యత వహించాలన్నారు. పదివేల కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఎన్డీఏలో భాగస్వామైనా టిడిపి. జనసేన మోసపూరితమైన కుట్రను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుడెన్, చిక్కన్న ఈరన్న, ప్రకాష్, మంజునాథ్ తిప్పేస్వామి, ఈరన్న , తిప్పమ్మ, హాసీనా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో సోమవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను గణితంలో ప్రదర్శించారని వక్తలు పేర్కొన్నారు. అనంతరం క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రంగనాథ్, ఉపాధ్యాయులు నాగరాజు, ఓబుళపతి, సులోచన, శివప్రసాద్, సాధన, రామకృష్ణయ్య, విజయకుమారి, నవీన్, లక్ష్మీ, నరేంద్రనాథ్‌గౌడ్, నిరూపమ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి కుళ్లాయిబాబు ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పక్రుద్దీన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, దేవదాస్, విజయభాస్కర్‌రెడ్డి, శామ్యూల్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# అపిలేపల్లి లో పల్స్ పోలియో ర్యాలీ

కుందుర్పి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పల్స్ పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామంలో సోమవారం వైద్యాధికారులు పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, అంగవైకల్యం నిర్మూలన కోసం తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి, మండల విద్యాధికారి తిప్పేస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిమ్మప్ప వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది వైసీపీ కార్యకర్తలపై కేసు నమోదు

కనగానపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంపరిధిలోని భానుకోట వైసీపీపార్టీకిచెందిన 14మంది కార్యకర్తల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ తెలిపారు. వీరు ఆదివారం మాజీ సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో పొట్టేలు బలిఇచ్చి జగన్, ప్రకాష్‌రెడ్డి ఫ్లెక్సీలకు రక్తంచల్లి గ్రామంలో భయభ్రాంతులకు గురి చేసారని స్థానిక టిడిపి నాయకుడు పల్లా యువరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా ఏడు మంది వైసీపీ కార్యకర్తలు అరెస్టు చేసి ధర్మవరం క్రిమినల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా మెజిస్ట్రేట్ వారికి పది వేలు పూచీ కత్తుపై కోర్టు బెయిల్ మంజూరు చేశారు. మిగతా ఏడు మంది పరారీలో ఉన్నట్లు త్వరలో వారిని కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

# సూడో సెక్యులరిస్టులతో అప్రమత్తంగా ఉండండి

### హిందూ సమ్మేళనంలో దేవేంద్ర



ప్రసంగిస్తున్న సంఘటన మంత్రి దేవేంద్ర

హిందూపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త



పెద్ద సంఖ్యలో హాజరైన జనం

సెక్యులరిజం పేరుతో కేవలం హిందువులకు మాత్రమే నీతులు చెప్పే సూడో సెక్యులరిస్టులతో హిందువులు అప్రమత్తంగా ఉండాలని నువ్వు చైతన్య వేదిక అఖిలభారత సంఘటన మంత్రి(ఉజ్జయిని) దేవేంద్ర హెచ్చరించారు. పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో సోమవారం సాయంత్రం జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి వేలాదిమంది హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా దేవేంద్ర తో పాటు కోన కన్యాశ్రమం దత్తనంద గిరి స్వామీజీ, సుధా స్రవంతి తో పాటు ప్రముఖ వ్యాపారవేత్త డిసి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ జయప్ప, బిజెపి సీనియర్ నేత సురువు రామాంజనేయులు తదితరులు హాజరయ్యారు. సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ హిందువులను ప్రలోభ పెట్టి జరుగుతున్న మత మార్పిడిలను అడ్డుకోవాలని సూచించారు. మరోవైపు లవ్ జిహాద్ పేరుతో వేరొక మతం వారు హిందువుల అమ్మాయిలను ట్రాప్ చేసి మోసం చేస్తున్నారని తద్వారా హిందువుల జనాభా తగ్గించడం వారి సంఖ్య పెంచుకోవడం కుట్రలో భాగం అన్నారు. కావున కుటుంబ పెద్దలు తమ పిల్లలు ఏమి చేస్తున్నారు వ్యవహార శైలి పై గమనం ఉంచుకోవాలని సూచించారు. హిందువులు ఐక్యతతోనే దేనినైనా సాధించవచ్చు అని పిలుపునిచ్చారు.

# పోలీస్ శాఖకు రూ. 4 లక్షల విలువైన డ్రోన్ కెమెరాలు

### లేపాక్షి ఆలయ చైర్మన్ ఔదార్యం

హిందూపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఎస్పీకి కెమెరాలు అందిస్తున్న రమానందన్

హిందూపురం ప్రాంతంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీస్ శాఖకు కీలకమైన డ్రోన్ కెమెరాలను లేపాక్షి దేవాలయం పాలకమండలి చైర్మన్ కరణం రమానందన్ అందించారు. సోమవారం సాయంత్రం ఎస్పీ సతీష్ బాబు హిందూపురం వచ్చిన సందర్భంగా స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్ లో 4 లక్షల రూపాయల విలువైన డ్రోన్ కెమెరాలను కరణం రమానందన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు ఉన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేని ఆధ్వర్యంలో క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

### క్రైస్తవుల హర్షం వ్యక్తం

కంబదూరు, డిసెంబర్ 22 , ప్రభాతవార్త



క్రైస్తవులకు నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత ధర్మ తేజ

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కంబదూరు సెమీ క్రిస్మస్ వేడుకల్లో గత కొద్దిరోజుల క్రితం క్రైస్తవులకు ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులు వెచ్చించి క్రిస్మస్ కానుక రూపంలో నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని సి అండ్ ఐజీ మిషన్ చర్చిలో శనివారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఆయన మేనల్లుడు ,టిడిపి నేత ధర్మ తేజ చేతుల మీదుగా 200 క్రైస్తవ కుటుంబాలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పలువురు క్రైస్తవులు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే సురేంద్రబాబు సేవా దృక్పథంతో నూతన దుస్తులు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సేవా భావనకు నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే అమిలినేని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరబిక్ కాలేజీ నిర్మాణంలో చర్యలు తీసుకోకపోతే పోరాటం చేస్తాం....

### విశ్వహిందూ పరిషత్

రాయదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త

కనేకల్ రోడ్డు లోని అరబిక్ కాలేజ్ మైదానంలో ఒక పెద్ద బహుళ అంతస్తుల భవనం అనధికారికంగా నిర్మాణం పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే పోరాటం ముద్రత్వం చేస్తామని రాయదుర్గం శాఖ విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది ఈ మేరకు సోమవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ ఒ ప్రకటనలో పేర్కొన్నారు సుమారు మూడు నెలల క్రితం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం . దానికి స్పందించిన మున్సిపల్ అధికారులు ఆ విషయం మాకు తెలియదని, మీరు ఇప్పుడు మా దృష్టికి తీసుకువస్తే ఎలాగని, మూడు ఫ్లోర్లు కట్టేదాకా మీరేం చేశారని నన్నే తిరిగి ప్రశ్నించడం జరిగింది. ఎవరెవరు నియమ నిబంధనలకు అతిక్రమించి భవంతులను నిర్మిస్తున్నారో పర్యవేక్షించే అధికారం నాకు లేదని నా దృష్టికి వచ్చిన ఈ భవన నిర్మాణ విషయాన్ని మీకు తెలియపరుస్తున్నానని తెలుపగా మేము అక్కడికి వెళ్తామని, భవన నిర్మాణాన్ని ఇక్కడితో ఆపివేస్తామని చెప్పడం జరిగింది. ఆ తరువాత నేను సమాచార హక్కు చట్టం కింద ఆ బహుళ అంతస్తుల భవంతిని ఎవరు నిర్మిస్తున్నారని, దానికి సంబంధించిన అనుమతులను ఎవరు తీసుకున్నారని, ఏ ఏ అనుమతులు పొందారని అడగగా, సమాచారం అందించిన సమాచార అధికారి మా దగ్గర ఎటువంటి సమాచారం లేదని, ఇప్పుడు నిర్మాణంలో ఉన్న కొత్త భవంతి తో పాటు ఆవరణంలో నిర్మించిన పాత భవంతులకు కూడా మా దగ్గర ఎటువంటి సమాచారం లేదని, మా దగ్గర ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ అనధికారిక భవంతి నిర్మాణానికి సంబంధించిన సమాచారం నేను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. మరి మీ దృష్టికి వచ్చాక మీరు ఎందుకు దానిపైన చర్యలు తీసుకోలేదు? అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు ఆగలేదు! ఇప్పటికీ, ఈరోజుకు కూడా నిర్మాణం జరుగుతూనే ఉంది. మరి మీరు మీ దృష్టికి వచ్చిన తర్వాత కూడా మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు అని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు వెంటనే స్పందించి ఈ అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకొని తగిన చట్టపరమైన చర్యలకు ఉపక్రమించకపోతే ప్రజలతో మున్సిపల్ కార్యాలయం పై ముట్టడి నిర్వహిస్తామని ధర్నా చేస్తామని చట్టపరమైన పోరాటం కూడా చేస్తామని తర్వాత జరగబోయే శాంతి భద్రతల సమస్యకు మీరే కారణం అవుతారని తెలియజేశారు.

# పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయండి

### మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 22, ప్రభాత వార్త



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

తెలుగుదేశం పార్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే విధంగా వచ్చే ఎన్నికల్లో నిలబడే పార్టీ అభ్యర్థుల విజయానికి క్షేత్రస్థాయిలో టిడిపి సైనికులకు మండల కన్వీనర్లు, కార్యదర్శులు రథసారథులుగా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి బాధ్యులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులతో అమరావతిలోని మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి మీరే నాంది పలకాలని కోరారు. దేశంలో తెలుగుదేశం పార్టీకి కోటి మందికిపైగా కార్యకర్తలు ఉన్నారని, ఇంతమంది సభ్యత్వం కలిగిన ప్రాంతీయ పార్టీ ఏదీ లేదన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి పనిచేస్తూ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 2029 ఎన్నికల్లో చంద్రబాబు మళ్ళీ ఏపీ ముఖ్యమంత్రిగా తిరుగులేని విజయం సాధించే దిశగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు,కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాజుల మల్లాపురం ప్రత్యేక పంచాయతీ కోసం ప్రజాభిప్రాయ సేకరణ

### -పాల్తూరు సుంకలమ్మ గుడిలో ఇరుగ్రామాల ప్రజలతో గ్రామసభ

### -ఓటింగ్ నిర్వహించి అభిప్రాయాలు నమోదు చేసుకున్న అధికారులు



గ్రామసభలో అభిప్రాయ సేకరణతో భాగంగా సంతకాలు తీసుకొంటున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త

విడపనకల్లు మండలం పాల్తూరు పంచాయతీలో ఉన్న గాజుల మల్లాపురం గ్రామంను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న విషయమై వచ్చిన ప్రతిపాదనపై సోమవారం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పాల్తూరు గ్రామంలోని సుంకలమ్మ గుడి ఆవరణంలో పాల్తూరు, గాజుల మల్లాపురం గ్రామాల ప్రజలతో పాల్తూరు పంచాయతీ కార్యదర్శి నాగభూషణం అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామసభలో ఇరు గ్రామాల ప్రజల అభిప్రాయాలపై ఓటింగ్ నిర్వహించి అధికారులు నమోదు



అభిప్రాయ సేకరణ గ్రామసభకు హాజరైన రెండు గ్రామాల ప్రజలు

చేసుకున్నారు. మా గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని గాజుల మల్లాపురం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరారు. అయితే పాల్తూరు గ్రామస్థులు మాత్రం ఇన్నాళ్ళు కలిసున్నామని భవిష్యత్తులో పాల్తూరు మండల కేంద్రంగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పంచాయతీ నుండి గాజుల మల్లాపురంను విడగొట్టవద్దని కోరారు. దీంతో అధికారులు ఓటింగ్ పద్ధతి ద్వారా అభిప్రాయాన్ని నమోదు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అర్హత కల్గిన గ్రామాలను పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జీవో నంబర్ 97ను విడుదల చేయగా జీవో ప్రకారం తమ గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ గాజుల మల్లాపురం గ్రామ ప్రజలు జిల్లా పంచాయతీ ఆధికారికి విన్నవించిన క్రమంలో అధికారులు గ్రామసభ ద్వారా అభిప్రాయాన్ని సేకరించారు. ప్రస్తుతం పాల్తూరు పంచాయతీలో 12 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా అందులో పాల్తూరులో 10, గాజుల మల్లాపురంలో 2 స్థానాలు ఉన్నాయి. గ్రామసభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది ఆధ్వర్యంలో పాల్తూరు, విడపనకల్లు, వజ్రకరూరు ఎస్ఐలు మురారి, ఖాజా హుసేన్, నాగుస్వామి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# మెప్మా, స్వయం సహాయ సంఘాల తోడ్పాటు అభినందనీయం

### సైనికుల సంక్షేమానికి మెప్మా రూ.4 లక్షల విరాళం - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబరు 22, ప్రభాతవార్త



కలెక్టర్కు చెక్కును అందిస్తున్న మెప్మా, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

దేశ రక్షణలో ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమానికి శ్రీ సత్యసాయి జిల్లా మెప్మా శాఖ ద్వారా స్వయం సహాయక సంఘాలు ముందుకు వచ్చి దాదాపు రూ. నాలుగు లక్షల విరాళాన్ని అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. పద్మావతి, అర్బన్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా సమాఖ్య సెక్రటరీ పద్మావతి, మెప్మా సీఎంఎం కలిసి సైనికుల సంక్షేమనిధికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న సైనికులకోసం స్వయంసహాయక సంఘాలు ముందుకు వచ్చి విరాళం అందజేయడం అత్యంత అభినందనీయమని అన్నారు.మెప్మాశాఖతోపాటు స్వయంసహాయకసంఘాలు చూపిన ఈ సామాజికబాధ్యతభావం ఇతరప్రభుత్వశాఖలకుకూడా స్ఫూర్తిగానిలవాలని పేర్కొన్నారు. మెప్మాశాఖద్వారా అందినవిరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి జిల్లా తరఫున పంపడం జరుగుతుందన్నారు. సైనికులసంక్షేమనిధికి విరాళాలు అందజేయడంలో జిల్లాలోని అన్నిప్రభుత్వశాఖలు, సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు విరివిగా ముందుకురావాలని, తద్వారా సత్యసాయిజిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత దినోత్సవం నాడు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్....

### హెచ్ఎం సుధాకర్ ఆధ్వర్యంలో కోరేవాండ్లపల్లి విద్యార్థులకు బహుమతులు అందజేత.

గోరంట్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం.

మండలంలోని కోరేవాళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాల లో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని, గణిత దినోత్సవ వేడుకలు నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు రిటైర్డ్ విద్యాశాఖ అధికారి జై చంద్ర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఆవరణలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గణితంలో క్విజ్ మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, జక్కసముద్రం ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, మాధవి లత, కృష్ణవేణి, రత్నమ్మ, ఫరీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాళ్యం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో ఉత్తరద్వార దర్శనానికి ప్రముఖులను ఆహ్వానించిన గోవిందరాజు

మడకశిర డిసెంబర్ 22 ప్రభాతవార్త:



కలెక్టర్ ను ఆహ్వానిస్తున్న గోవిందరాజు చంద్ర శేఖర్ వెంకటేష్

మడకశిర నియోజక వర్గంలోని రోళ్ళ మండలం కొత్తపాళ్యం లో వేలసిన శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కొరకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు ప్రత్యేకంగా ప్రముఖులను ఆహానించారు. సోమవారం పుట్టపర్తి లో జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ ను, జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ను, డి ఆర్ ఓ ను, అడిషనల్ ఎస్పీ అంకిత పురాణ మరియు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేష్ నుఖి కలసి రోళ్ళ మండలం లోని కొత్తపాలెం గ్రామంలో ఉన్న కలియుగ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు జరుగు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆలయ ధర్మకర్త గోవిందరాజులు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎస్ చంద్రశేఖర్ మరియు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## పూల నాగరాజు అభిమానులు,టిడిపి నాయకుల సంబరాలు

రాయదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న పూల నాగరాజు అభిమానులు

పార్టీ పట్ల విధేయత అంకిత భావం క్రమశిక్షణ కలిగి ఉండడం వల్లే తెదేపా సీనియర్ నాయకుడు పూల నాగరాజుకు జిల్లా అధ్యక్ష పదవి దక్కిందని తెలుగు తెలుగు యువత బోయ మురళి పేర్కొన్నారు సోమవారం రాయదుర్గం పట్టణంలో వినాయక సర్కిల్ నందు పూల నాగరాజు అభిమానులు తెదేపా నాయకులు అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞత తెలుపుతూ వినాయక సర్కిల్ అందు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు బీసీ నేత పూల నాగరాజును తెదేపా జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారుపార్టీ పట్ల క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నేతగా పూల నాగరాజు రాయదుర్గం నియోజకవర్గం లో మంచి పేరు ప్రఖ్యాతలు ఉండడం వల్ల పదవి దక్కిందని అన్నారుమృదుస్వభావి, సౌమ్యుడు, ప్రజల మనిషిగా బీసీ నాయకుడిగా ఎదిగిన పూల నాగరాజుదక్కిన గౌరవంగా అభివర్ణిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## బహిరంగంగా జంతుబలి ఇవ్వడం చట్టరీత్యానేరం

ధర్మవరంటౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త

బహిరంగంగా జంతుబలి ఇవ్వడం చట్టరీత్యానేరమని,ఇటువంటి చర్యలు సామాజిక వర్గాల మధ్య, రాజకీయ పార్టీల మధ్య వైరం పెంచే అవకాశం ఉందని ధర్మవరం డీఎస్పీహేమంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా కనగానపల్లి మండలం బానుకోట గ్రామంలో కొందరు వైసీపీనాయకులు, కార్యకర్తలు పొట్టేలను బలి ఇచ్చి నాయకుల ఫొటోలపై రక్తతర్పణం చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. సందర్భం ఏదైనా జంతుబలి ఇవ్వడం, రక్తాన్ని చిందించడం రెచ్చగొట్టే ధోరణి అవుతుందన్నారు. గ్రామాలలో ఇలాంటి వాటికి స్వస్తి పలకాలని డీఎస్పీ సూచించారు. కొత్త సంవత్సరం వేడుకలు వంటి సందర్భాల్లో కూడా ఇలాంటి ధోరణి అలవాటుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్యాక్షన్ ప్రభావిత గ్రామాలలో ఇలాంటి చర్యలు ప్రజల్లో భయాందోళన కలిగించి శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తాయని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో 113/2025 కేసు నమోదు చేసి 7 మందిని ఆరెస్టు చేసినట్టు డీఎస్పీ తెలిపారు. ఇలాంటి ఘటనలను కఠినంగా ఎదుర్కొం టామని, సంబంధిత వ్యక్తుల గత చరిత్ర ఆధారంగా షీట్లు కూడా తెరవడంజరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

## బ్రిలియంట్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త

శివానగర్లోని స్థానిక బ్రిలియంట్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలకరెస్పాండంట్ ది.జు. శేషు సందర్శించి, వాటి పని తీరుని అడిగి,విద్యార్థుల ను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యత, దాని ఉపయోగాలపై విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ గణితం జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమం చివర్లో పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## సి అండ్ ఐ జి మిషన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### యునైటెడ్ క్రిస్మస్ క్యాండల్ లైటింగ్ సర్వీస్

### క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి భర్త వెంకటేశ్వరరావు

పెనుగొండ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)



క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి భర్త వెంకటేశ్వరరావు

పెనుగొండ పట్టణంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చి లో సోమవారం భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాండిలైట్స్ వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భర్త టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొని క్రిస్టియన్ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని క్రిస్టియన్లు మంత్రి వద్ద విన్నవించిన విధంగా సమాధుల కోసం ఒక ఎకరం స్థలం కేటాయించడం కోసం అధికారులతో మాట్లాడతామని తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేర్చుతామని తెలిపారు. ఎన్నో సంవత్సరముల నుండి క్రిస్మస్ వేడుకలలో మంత్రి సవితాను ఆహ్వానిస్తూ మాపై మీ ఆశీర్వాదములు కురిపిస్తున్నారని మీ అందరికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. సల్మాన్ రాజు పాడిన పాట సమాజానికి మంచి మెసేజ్ ని అందించింది. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, పాస్టర్లు ఫ్రాన్సిస్, రెవా సుధాకర్, జాన్ ప్రియనాథ్, సల్మాన్ రాజు, క్రిస్టఫర్,ఆంద్రూస్, గోపాల్, టిడిపి నాయకులు బి టి ఆర్ కాలనీ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకలలో పాటల పాడుతున్న మహిళలు

## నిర్ణీత గడువులోగా చట్టపరమైన పరిష్కారం చూపండి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



అర్జీదారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ఎంతో నమ్మకంతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా విటిషనర్ల అందించే అర్జీలకు నిర్ణీత గడువులోగా చట్టపరమైన పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజల నుండి 85 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రజల ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అంకితా సురాన , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇందిర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

### -గణిత దినోత్సవంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ప్రపంచ ప్రఖ్యాత గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణిత దినోత్సవం, శ్రీనివాస్ రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించగా ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22న తమిళనాడులో జన్మనించిన శ్రీనివాస రామానుజన్ 1920 ఏప్రిల్ 26న అతి పిన్నవయసులో అనారోగ్యంతో మరణించారన్నారు. 1929 మ్యాజిక్ ఫిగర్ గురించి ఈ సందర్భంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ కనుగొన్న సిద్ధాంతాలను వివరించారు. ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె.ఎం.రాజేష్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలోనే కాకుండా రసాయన, భౌతిక శాస్త్రంలో కూడా ప్రతిభ కనబరిచారన్నారు. గణిత శాస్త్ర అధ్యాపకులు కె.ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అపారమైన మేధాసంపత్తి కల్గినవారని ఆయన చిరస్మరణీయులన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ఆయన్ను శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥బి.వెంకటరాముడు, నారాయణస్వామి, డా॥కృష్ణవేణి, ఎం.సుధాకర్, డా॥పి.రమేష్‌బాబు, డా॥రాజశేఖర్, సుజాత, ఎం.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులు కె.ఆంజినేయులును సన్మానిస్తున్న దృశ్యం

## జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు.. విద్యార్థులు ఎంపిక

కొత్తచెరువు, డిసెంబరు 22 ప్రభాతవార్త



రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు శివ సాయి విద్యానికేతన్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎం మహేందర్ కుమార్ ఎం ఋషి కేశ్ చౌదరి ఎంపికయ్యారు , అలాగే శ్రీ సత్యసాయి జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఎం మహధర్ కుమార్, ఎస్ ఆర్ ముజ్మిమల్, ఎం రిషికేశ్ చౌదరి, ఏ. తన్మియ్ చరణ్ షూటింగ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థులను శివ సాయి విద్యాసంస్థల చైర్మన్ గడపర్తి శేషప్ప, ప్రిన్సిపాల్ కావ్య, పి ఈ టి అరవింద్, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ ద్వారా సమర్పించండి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఫ్లెక్సీ ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను 2026 జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన ప్రమాణ్ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలులో, ఇందుకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీని ట్రెజరీ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను జీవన్ ప్రమాణ్ పోర్టల్ లేదా పింఛనర్ల వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్ లేదా ఏదైనా ఖజానా శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు. ఆధార్, మొబైల్, పీపీవో, బ్యాంకు ఖాతా నంబర్లు సరిచూసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరిలో సమర్పించక పోతే ఏప్రిల్ ఒకటో తేదీన ఇచ్చే మార్చి నెల పింఛను నిలిపివేస్తారని పేర్కొన్నారు. ఖజానా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా గణాంకాధికారి జి.నాగరాజరావు, ఏ టి ఓ ఎం.పవిత్ర, ఎస్టిఒలు ధనుంజయ కుమార్, మాధవిలత, సిబ్బంది నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే కరెంటోళ్ల జనబాట జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు

పుట్టపర్తి(కల్చరల్), డిసెంబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో ప్రజలవిద్యుత్‌సమస్యలను నేరుగాగుర్తించి వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన"కరెంటోళ్ల జనబాట"కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారికంగా ప్రారంభించారు. స్థానిక పుట్టపర్తి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లాకలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్దేశిత గ్రామాలు, వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, విద్యుత్ సరఫరా లోపాలు, సాంకేతిక సమస్యలు, ప్రజల ఫిర్యాదులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఎస్డిసి రామసుబ్బయ్య, ఆర్డీఓ సువర్ణ, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా సీఎంఆర్ఎఫ్ సాయం

### -తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు -70 మంది లబ్దిదారులకు రూ.35.71 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త



సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులందుకున్న వారితో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్న సాయం ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ఉరవకొండ నియోజకవర్గంలోని 70 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ సాయం 35,71,465 రూపాయల చెక్కులను ఆయన మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో సోమవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు ఏ కష్టమొచ్చినా పెద్ద కొడుకులా తోడుగా ఉంటామని చెప్పామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా బెలుగుప్ప మండలానికి చెందిన 14 మంది లబ్దిదారులకు, ఉరవకొండ రూరల్ మండలంలోని 41 మంది లబ్దిదారులకు, ఉరవకొండ పట్టణంలోని 15 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉరవకొండ మండల నాయకులు మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, బి.సి.మారెన్న, యర్రగుంట్ల వెంకటేష్, బోయ ఓబులేసు, సిసింద్రీ, సి.చిరంజీవి, కొంకా సిద్దప్ప, మురళీ, పి.ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, కె.ఖలంధర్, టి.మణిచౌదరి కె.అనీల్, శంకర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా ను అరెస్టు చేసిన ఎస్ఐ శివ

బెలుగుప్ప, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ శివ, పోలీసులు సిబ్బంది

మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్ఐ శివ అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. సిక్కహల్లి గ్రామానికి చెందిన కుంటన్న అలియాజ్ ఆంజినేయ, మజ్జిగ శివప్ప అలియాజ్ శివన్న ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 3.4 తులాల బంగారం, వెండి 15 తులాలు, డబ్బు 1.40లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ముఠాలోని పరారీలో ఉన్న వంశీ, సీదయ్య, అర్జున్ వీరిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని, వీరందరూ నర్సాపురం, గొల్లనదొడ్డి, రామసాగ్రం, ఎలగలవంక తాండ, కళ్యాణదుర్గం రూరల్ ప్రాంతాలలో దొంగతనాలు చేసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని గడపడం అలవాటు చేసుకున్నారు. గ్రామాలలో పగటి వేలల్లో ప్లాస్టిక్ కవర్లు, వెంట్రుకలు, పూసలు అమ్ముకుంటూ రాత్రి వేళల్లో ఇంటి తాళాలను పగలగొట్టి దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. విలేకర్ల సమావేశంలో ట్రైనింగ్ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రామదాసు, ముక్కన్న, ముక్కేశ్వర, శివ, మహ్మద్ అలీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



రైతులు, రీలర్లు, అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో పట్టు పరిశ్రమను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలియజేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో పట్టు రైతులు (సెరికల్చర్ రైతులు), రీలర్లు మరియు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పట్టు సాగు విస్తీర్ణం, పట్టు గూళ్ల ఉత్పత్తి, రీలింగ్ ప్రక్రియ, మార్కెటింగ్ పరిస్థితులు, ధరల హెచ్చుతగ్గులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో షెడ్డుల యూనిట్ ధరను రూ.10 లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్డులకు సబ్సిడీ కల్పించాలని, యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, టిల్లర్లు, బ్రష్ కట్టర్లు మంజూరు చేయాలని, షెడ్డులకు సింగిల్ ఫేజ్ కరెంటు, సోలార్ హీటర్లు అందించాలని, పెండింగ్‌లో ఉన్న పట్టు గూళ్ల ఇన్సెంటివ్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. రీలర్లు మాట్లాడుతూ, రీలింగ్ యూనిట్లను కేటగిరీ4లోనే కొనసాగించి విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రీలింగ్ యంత్రాలకు సంబంధించి జీఎస్టీ మాఫీ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సిల్క్ ఇన్సెంటివ్‌లను వెంటనే మంజూరు చేయాలని, ధర్మవరం, హిందూపురం, కదిరిలో రీలర్లకు ప్లాట్లు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన రంగమని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పట్టు ఉత్పత్తి సాధించే దిశగా శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, రీలర్లకు ప్రభుత్వం ద్వారా అందే పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ శోభారాణి, డ్వామా పీడీ విజయ్ ప్రసాద్, డిఆర్డీఏ పీడీ నరసయ్య, పరిశ్రమల శాఖ జీ నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, పట్టు రైతులు, రీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




గణిత నమూనాల ప్రదర్శనలను పరిశీలిస్తున్న రూపారాజా పీసీఎంఆర్ పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్

ధర్మవరంటౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలూరు వద్దగల రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులుగణితానికి సంబంధించిన వివిధ నమూనాలు ప్రదర్శించారు. ఆ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గణిత నమూనాలను పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....20వ శతాబ్దంలో ప్రపంచ గాంచిన గణిత మేధావులతో ఒకడు శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వ ఆయన పుట్టిన రోజును డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. రామానుజన్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని గణితంపట్ల భయాలను పక్కన పెట్టి గణితం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెకర్ రూపరాజాకృష్ణ, జగదశ్, కరస్పాండెంట్ నాగమోహన్రెడ్డి, ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధగా కాకతీయ విద్యానికేతన్ లో కూడా జాతీయ గణిత దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ.... గణితం. లేకపోతే ప్రపంచం పురోగతి సాధించలేదని చెప్పవచ్చు. విద్యార్థులు వివిద రకాల గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శెట్టిపిసూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ ఉ పాధ్యాయులుపాల్గొన్నారు




కాకతీయ విద్యానికేతన్లో విద్యార్థులు ప్రదర్శించిన గణితనామూనాలతో ఉపాధ్యాయులు

## ఉపాధిహామీ పేరును కొనసాగించాలంటూ సీపీఐఎంఎల్, బహుజనసమాజ్ పార్టీ, పీడీఎస్ యూ నిరసన



గాంధీనగర్ సర్కిల్లో నిరసన చేస్తున్న దృశ్యం....

ధర్మవరం, డిసెంబరు 22(ప్రభాతవార్త) మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాదిహామీ పేరును కొనసాగించాలంటూ సిపిఐఎంఎల్, బహుజనసమాజ్ పార్టీ, పీడీఎస్యూ నాయకులు సోమవారం గాంధీసర్కిల్లో నిరసన చేపట్టారు. గాంధీనగర్లోని గాం దీవిగ్రహం ఎదుట గోళాలు తలపై పెట్టుకుని వినూత్న నిరసన చేపట్టారు. సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు పోలాలక్ష్మీనారాయణ, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్, పీఎసీయూ విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు మం జులనరేంద్రలు నిరసన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్నసవరణలకు వ్యతిరేకంగా పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తు యూపీఏప్రభుత్వంం ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చినబత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న ఉపాదిహామీ చట్టం మౌలిక స్వభావం కేంద్రం మారుస్తుందన్నారు. ఉపాదిహామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల బాగస్వామ్యం కొత్తబిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందన్నారు. మరో వైపు 10 నుంచి 40శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారన్నారు. ఈపథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న90శాతం నిదులను 60శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్లు అదనపు భారం వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ పీ నాయకులు రాచర్ల నారాయణస్వామి, రమేశ్, ఆర్ఎస్పీ కన్వీనర్ దాసరి నరసింహులు పాల్గొన్నారు.

04ATP22_04ATP22.qxd 22-12-2025 PM 10:50 Page 1



# లక్ష్యాలను సాధించుకునే శక్తి యువతలోనే ఉంది

రాయదుర్గం డిసెంబర్ 22 ప్రభాతవార్త

అత్యున్నత శిఖరాలను అధిరోహించగల శక్తి మీలోనూ ఉందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... శారీరక శ్రమ కంటే మేధస్సుకు చాలా విలువ ఉందని పేర్కొన్నారు. ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం సాగించిన పలువురు వారికున్న తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డవారు ఉన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాలలోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారున్నారు. అలాంటి వారి జీవన విధానాన్ని, గమనాన్ని, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసుకోవచ్చన్నారు. నేడు ఇంటర్నెట్ సేవలు అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా వారి గురించి తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి వీలవుతుందన్నారు. వారు అంత గొప్పగా ఎలా ఎదగగలిగారన్నది వారి జీవిత చరిత్రను చదవగలిగితే స్ఫూర్తి పొందటానికి వీలవుతుందన్నారు. మన వేదాల్లో సాధారణ భాష లేకపోవడం వల్ల అందులోని చాలా విషయాలను అవగాహన చేసుకోలేకపోతున్నామన్నారు. కానీ వారు సాధించిన విజయాలన్నీ అక్షరబద్ధమై ఉన్నాయన్నారు. ఎందులో రాణించగలమో ప్రతి ఒక్కరూ నిర్ధారించుకొని ఆ విషయంపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చనీ విశదీకరించారు. అందులోనే మరింత లోతైన అధ్యయనం చేయడం వల్ల మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

# క్షేత్ర సహాయకులు రాజీనామా చేయడంతో రికవరీలో జాప్యం జరిగిందట..!

## - వార్త కథనంపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వివరణ - కొంత రికవరీ జరిగిందంటూ..ఎంత రికవరీ చేశారో చెప్పని వైనం - పైగా వార్త ప్రత్యేక కథనం అవాస్తవమని బుకాయించే ప్రయత్నం

ఉరవకొండ, డిసెంబరు 22 ప్రభాతవార్త

ఉరవకొండ మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంకు సంబంధించి 18 గ్రామ పంచాయతీల క్షేత్ర సహాయకులందరూ విధులకు రాజీనామా చేయడంతో రికవరీ చేయడంలో కొంత మేర జాప్యం జరిగిందంటూ జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వివరణ ఇవ్వడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. కొంత మేరకు రికవరీ చేశామని చెప్పుకొస్తూనే ఎంత రికవరీ చేశారో అంకెల రూపంలో చెప్పకుండా నోటీసులు ఇచ్చామంటూ దాటు వేశారు. పైగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు, ఫైనాన్షియర్లు, వయో వృద్ధులకు కూడా కూలీ పనులు చేసినట్లుగా రికార్డులు సృష్టించి పేమెంట్ చేయడం విషయమై వచ్చిన కథనం గూర్చి ప్రస్తావిస్తూ మండలంలో నివశించే అర్హతగల కుటుంబాలకు మాత్రమే జాబ్‌కార్డు జారీ చేయబడునని జాబ్‌కార్డు ఉన్న వారికి మాత్రమే పనులు కల్పించి పేమెంట్ చేస్తామని చెప్పుకొచ్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు, ఫైనాన్షియర్లు, వయోవృద్ధులు పనులు చేసినట్లు నిర్ధారణ కావడంతోనే ప్రత్యేక తనిఖీ బృందం మండలంలో వివిధ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విచారణ జరిపిన విషయాన్ని పీడీ మర్చిపోయినట్లు ఉన్నారని స్పష్టమౌతోంది. ఆ విచారణలో నిధుల దుర్వినియోగం వాస్తవమని నిర్ధారణ అయిన విషయమై పీడీ ఎందుకు ప్రస్తావించలేదో అర్థం కావడంలేదు.

**వివరాల్లోకి వెళితే...**2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై 18వ విడత జరిగిన సామాజిక తనిఖీకు సంబంధించి గత ఏడాది అక్టోబర్ 22న జరిగిన ప్రజా వేదికలో అధికారులు 9.22 లక్షలు రికవరీకు ఆదేశించి ఏడాది పూర్తి అయినా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ ఇప్పుడు మొదలవుతున్నా ఇప్పటివరకు ఒక్క పైసా కూడా రికవరీ చేయలేదని 'వార్త'లో ఈనెల 19వ తేదీన "అవినీతి అక్రమాలు బయటపడ్డా రికవరీలు, చర్యలు నిల్..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఈ విషయమై జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి ద్వారా డ్వామా పీడీ వివరణ ఇచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 9,15,45,254 రూపాయలు విలువైన పనులు జరుగగా సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలనల్లో 78,87,498 రూపాయలు దుర్వినియోగం అయినట్లు తేల్చగా ప్రజావే దికలో ప్రిసైడింగ్ అధికారి అయిన పథక సంచాలకులు 60,09,405 రూపాయలను డ్రాప్ చేసి రెక్టిఫికేషన్‌కుగాను 10,66,299 రూపాయలు, ఎంపీడీవో విచారణకుగాను 1,73,500 రూపాయలు డీఎఫ్‌టీలో రాసారని వివరణలో పేర్కొన్నారు. రికవరీ, అపరాధ రుసుం విధిస్తూ ఆదేశించిన 3,67,639 రూపాయలకుగాను సంబంధిత ఈజీఎస్, పీఆర్, హౌసింగ్ సిబ్బందికి కారణం తెలుపు నోటీసులు జారీ చేయడం జరిగిందని కొంత మేర రికవరీ జరిగిందంటూనే ఎంత రికవరీ చేశారో వివరణలో పొందుపర్చకపోవడం విశేషంగా చెప్పాలి. పైగా క్షేత్రసహాయకులు రాజీనామా చేయడంతో రికవరీల్లో జాప్యం జరిగిందని చెప్పుకొచ్చారు. నిజంగా రికవరీ జరిగి ఉంటే ఎంత ఏ డిపార్టుమెంటు నుంచి రికవరీ చేశారో అంకెల రూపంలో వివరాలు అందించవచ్చు. అలా చేయకుండా వాస్తవాలు వార్త కథనం అవాస్తమని చెప్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని వెనకేసుకొని రావడం సరైనదేనా అన్నది ఆలోచించుకోవాలి.

# వెంకటాపురంకి నూతన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు

## - పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి - పరిటాల ఘాట్‌ను సందర్శించిన ఎం.ఎస్.రాజు - నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సునీత

రామగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన మడకశిర శాసనసభ్యుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు ఎం.ఎస్. రాజు రామగిరి మండలం వెంకటాపురంకి వెళ్లారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నూతన అధ్యక్షుడికి పరిటాల సునీత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎం. ఎస్. రాజు పరిటాల ఘాట్‌ను సందర్శించారు. అక్కడ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగళి పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పొందిన అనంతరం రామగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ప్రదీప్ రాజు గౌరవ పూర్వకంగా ఎమ్మెల్యేలను కలవడం జరిగింది.



ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజును సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం



పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎం.ఎస్.రాజు తదితరులు

# టూటౌన్ సీఐ శ్రీకాంత్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

## దాడి సంఘటన తెలుసుకుని ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే

అనంతపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

నిందితున్ని పట్టుకునే క్రమంలో కత్తిదాడిలో గాయపడ్డ టూటౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం ఆకుతోటపల్లిలో జరిగిన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే విజయవాడ పర్యటనలో ఉన్న కారణంగా సీఐ శ్రీకాంత్‌కు ఫోన్ ద్వారా పరామర్శించారు. సంఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, పోలీసులతో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ శ్రీకాంత్ యాదవ్ ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, యువనాయకుడు బోయపాటి అశోక్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి నియోజకవర్గ టిడిపి నాయకులు పరామర్శించారు. సీఐకి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించాడు.



సి ఐ ని పరామర్శిస్తున్న టిడిపి నాయకుడు కోనంకి గంగారం తదితరులు

# అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## వ్యవసాయ, మున్సిపల్ శాఖ మంత్రులతో భేటీ

అనంతపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో పలువురు మంత్రులను సోమవారం కలిశాడు. ముందుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి పలు అంశాలపై చర్చించారు. మార్కెట్ యార్డ్‌లో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ రైతులకు మెరుగైన సేవలందించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర గోదాంల ఏర్పాటుకు సంబంధించి చర్చించగా.. మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. మరోవైపు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ అయ్యాడు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు ఇతర అంశాల గురించి చర్చించారు. కొన్నిచోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటిపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ముఖ్య మంత్రి తో పాటు మంత్రులు సానుకూలంగా ఉన్నారని.. త్వరలోనే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నాడు.



మంత్రి అచ్చం నాయుడు ని కలిసి సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

# సిడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి ని సన్మానించిన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు

అనంతపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి ని విజయవాడ కేంద్రంలో ని కార్యాలయంలో సోమవారం కలిసిన ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి సత్యనారాయణలు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూటమి పాలనలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పన చేస్తున్నందుకు తమకు అభినందనలు అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలను అనుసరిస్తూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరువు జిల్లా అయిన అనంతపురం జిలాలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చర్యలు వేగవంతం చేయాలని కోరారు.



దీపక్ రెడ్డి ని కలిసి అభినందిస్తున్న పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్

# దైనందిక జీవితంలో గణితం ఎంతో ముఖ్యం - అనంత లక్ష్మి పాఠశాల చైర్మన్ అనంతరాముడు

అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో గణితం ఎంతో ముఖ్యమని అనంత లక్ష్మి పాఠశాల చైర్మన్ అనంతరాముడు పేర్కొన్నారు. అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ అనంత రాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో సమస్య పరిష్కార నైపుణ్యాలను పరిష్కరించడంలో గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు మాట్లాడుతూ.. శ్రీనివాసరామానుజన్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు, చార్టులు, క్విజ్ పోటీలు గణిత ఫజిల్స్‌ను వారు పరిశీలించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిఇఒ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలినితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్ల ను పరిశీలిస్తున్న అనంత లక్ష్మి చైర్మన్ అనంతరాముడు

# హద్దులు లేని అభిమానం రక్తదానంలో చెరగని ముద్ర

## రికార్డు స్థాయిలో అభిమానుల రక్తదానం 760 యూనిట్లు రక్తదానం

## ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం డిశంబర్ 22 ప్రభాతవార్త

జననేత జగనన్న పుట్టినరోజు సందర్బంగా నిర్వహించిన మెగా రక్తదాన కార్యక్రమంలో జగనన్న సైనికులందరు విరివిగా పాల్గొని రికార్డుస్థాయిలో 760 మంది రక్తదానం చేసి జగన్న సైనికులుగా చెరగని ముద్రవేశారని నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలసనాథ్ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు వారు డాక్టర్ సాకే శైలజనాథ్‌కు ప్రత్యేకంగా అభినందిస్తూ మెమెంట్ ప్రశంసా పత్రాన్నీ అందించారు. ఈ సందర్బంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లడుతూ ఈ కార్యక్రమం ఇంతటి విజయవంతం కావడానికి కృషిచేసిన రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, నార్పల మండల అధ్యక్షులు ఖాదర్‌వలి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షులు గువ్వలశ్రీకాంత్‌రెడ్డి, పూలప్రసాద్, మహేషరెడ్డి, ఎల్లారెడ్డి, శివశంకర్, గార్లదిన్నె నారాయణరెడ్డి, బండ్లపల్లి ప్రతాఫ్‌రెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి, బోగాతిప్రతాఫ్‌రెడ్డి, గోకులరెడ్డి, అంకె ముసలన్న, మదుగుపల్లి నాగేశ్వరరెడ్డి, కల్లూరు సూరి, ఎంపీపీలు, సర్పంచులు వివిధ అనుబంద సంఘాల నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు చైర్ పర్సన్ కాపు భారతి, వైస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మన్‌ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్‌కుమార్, మేనేజర్ జీవన్ ప్రసాద్‌కు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సర్పంచు పార్వతి, జడ్పీటీసీ నీలం భాస్కర్, పూల నారాయణస్వామి, కాల్వ నారాయణస్వామి, మాజీ డీలరు సత్తి, పూల రవి, సాయిపవన్, నత్తిరెడ్డి, అంకె నరేష్ తదితిరులు పాల్గొన్నారు.



శైలసనాథ్ ను అభినందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



సమావేశంలో మాట్లడుతున్న శైలజనాథ్

# పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు - జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన మోడల్ సోలార్ గ్రామాల్లో నేటి నుంచి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కన్వీనర్ గా, సభ్యులుగా జెడ్పి సిఈఓ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, డిపిఓ, డీఆర్డీఏ పిడి, నెడ్ క్యాప్ జోనల్ మేనేజర్, ఎల్డిఎంలు పీఎం సూర్య ఘర్ పథకం అమలు కోసం కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. అనంతపురము జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాలుగా రాప్తాడు, నార్పల, యాడికి, ఉరవకొండ, కంబదూరు ఎంపిక చేయడం జరిగింది. మోడల్ సోలార్ గ్రామాలులో గ్రామానికి అవసరమైన మొత్తం విద్యుత్ అవసరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా పూర్తిగా తీర్చబడతాయి. 5 వేల కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండి ఎంపిక చేసిన గ్రామాలలో 6 నెలల కాలంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు పరస్పరం పోటీ పడాలని, పోటీ విజయవంతంగా పూర్తయిన అనంతరం మోడల్ గ్రామానికి రూ.1 కోటి కేంద్ర ఆర్థిక సహాయం, ప్రోత్సాహకంను భారత ప్రభుత్వము నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ విడుదల చేస్తుంది. సంబంధిత గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, ప్రజలను చైతన్యపరచాలని, గ్రామంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, నెడ్ క్యాప్ పిడి శివ శంకర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జెడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తలుపు తట్టినా..పరిష్కారం గుమ్మం దాటట్లే..!

## అక్కడికి వద్దంటారు..ఇక్కడ పరిష్కరించరంటూ ఆవేదన - నాలుగోసారి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌కే వెళతాం - ఫిర్యాదులు కాగితాలకే పరిమితమంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి(తాడిపత్రి), డిసెంబరు 22, ప్రభాతవార్తః ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తే పరిష్కారం చూపుతామని అధికారులు గొప్పలు చెబుతున్నారు కాని వినతులు, సమస్యల పరిష్కారంపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని యాడికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. సమస్యలపై ప్రజలు అధికారుల తలుపులు తట్టినా వారు చూపే పరిష్కారం కనీసం గుమ్మం కూడా దాటడం లేదని, ఫిర్యాదులు కాగితాలకే పరిమితమవుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. తాము మండలంలో నెలకొన్న ఆరు ప్రధాన సమస్యలపై మూడు సార్లు మండల స్థాయి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేసినా పరిష్కారమే చూపడం లేదని వారు చెబుతున్నారు. యాడికి మండల కేంద్రంలో జరిగే గొర్రెల సంత కోనరోడ్డులో గ్రామానికి దూరంగా నిర్వహిస్తున్నారని, దీంతో ఆ దారిన పోయే విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుసార్లు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా గొర్రెల సంత మండల ప్రజలకు అనుగుణంగా ఉండే స్థలంలో కేటాయించాలని వారు కోరారు. 25 వేలకు పైగా జనాభా కలిగిన యాడికి మేజర్ పంచాయతీకి శాశ్వత ప్రాతిపదికన పంచాయతీ కార్యనిర్వహక అధికారి లేకపోవడంతో నిర్వహణ తీరు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని, యాడికి ఈవోగా ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఈవోఆర్డీ సేవలు మండలంలోని మరిన్ని పంచాయతీలకు అవసరమనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లమని గత పీజీఆర్ఎస్‌లలో ఫిర్యాదు చేసినా రెగ్యులర్ ఈవోను నియమించలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. యాడికి మేజర్ పంచాయతీ పరిధిలో కొన్ని చోట్ల వీధి లైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరికొన్ని చోట్ల నిత్యం వెలుగుతూ పంచాయతీకి విద్యుత్తు భారాన్ని పెంచుతున్నాయని, మరికొన్ని చోట్ల తాగునీటి సమస్యలు కూడా వేదిస్తున్నాయని వారు విమర్శించారు. యాడికి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలసరి వేతనాలు ప్రతి నెలా అందేలా చూడాలని అధికారులకు విన్నవించినా వారికి వేతన వెతలు తప్పడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని నవంబరు 24న ఒకసారి, డిసెంబరు 1న రెండో సారి, డిసెంబరు 22న మూడోసారి వినతి పత్రాలిచ్చామని, వచ్చే సోమవారం లోగా పరిష్కారం చూపకపోతే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద ఈ సమస్యల పరిష్కారానికి గళం విప్పుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు, గురప్ప, దేవరాజ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# గ్రామాల్లో తక్షణం చేపట్టాల్సిన పనులను గుర్తించండి

## - 3మండలాల ఎంపీడీవోలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్ష - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత - 8మందికి రూ.14.20 లక్షల చెక్కులు అందజేత..

రామగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అలాగే తక్షణం చేపట్టాల్సిన పనులను గుర్తించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనంలో రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం గురించి చర్చించారు. గ్రామాల్లో దీర్ఘకాలికంగా సమస్యలు ఏమున్నాయని ఆరా తీశారు. ఇందులో మనం తక్షణం చేపట్టాల్సిన పనులు ఏంటన్నది గుర్తించాలన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు. ఎక్కడ చిన్న సమస్య ఉన్న వెంటనే స్పందించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా వినియోగించాలన్న అంశం గురించి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో ఎక్కడ సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురికి ఎమ్మెల్యే సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 08మంది లబ్ధిదారులకు, 14లక్షల 20వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం ఆర్ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే ఆరోగ్యం విషయంలో సాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే గతంలో ఎప్పుడూ లేనివిధంగా రాప్తాడు నియోజక వర్గంలో చాలామంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# జాతరలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు

## అధికారికంగా నా ? లేదా అనధికారంగా ? - 11 షాపులకు ఎక్సైజ్ అధికారులు అనుమతి

మడకశిర టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ పంచాయతీలో జరిగే మారమ్మ జాతర ఉత్సవాల్లో విచ్చలవిడిగా మద్యం షాప్ లకు ఎక్సైజ్ అధికారులు అనుమతించారు. ఒకపక్క మద్యం బెల్ట్ షాపులను కట్టడి చేయాలని బెల్ట్ షాపు ఉంటే బెల్ట్ తీస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటనలు ఇస్తుంటే. ఇక్కడ మాత్రం ఎక్సైజ్ అధికారులు ఏకంగా జాతరలో మద్యం అమ్ముకునేందుకు అనధికారికంగా 11 చోట్ల అమ్మకాలకు అనుమతిస్తున్నారు. ఇటీవల భక్తరపల్లి జాతరలో మద్యం అమ్మకాలకు అనుమతులు ఇచ్చి జాతర పవిత్రతను మంట కలిపిన అధికారులు మారెమ్మ జాతరలోనూ అనుమతిలిచ్చారంటే పరిస్థితి ఎలా ఉందంటే మందేసి చిందేయండి అన్న రీతిలో ఉంది. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకపోయి నా స్థానిక ఎక్సైజ్ అధికారులు అతి ఉత్సాహంతో ఎడాపెడ నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను బేకాతార్ చేస్తున్నారు. ఈ ఆంధ్ర మద్యంతోపాటు కర్ణాటక మద్యం కూడా సందట్లో సందేమియా అన్న చందంగా మద్యం విక్రయాలకు తెర లేపారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న అధికారులు మాత్రం ఏమాత్రం దాడులు నిర్వహించకపోవడం మరో ఎత్తు. అందులోనూ ప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్స్ షాపులకు టెండర్లు పడకుండా అడ్డుకుంటున్న చర్యలు చేపట్టకపోవడంతో లక్షలాది రూపాయలు గండి పడింది. దీనికి తోడు అనుమతులు ఇచ్చమని పేర్కొనడం కూడా విశేషం. అసలు ఎక్కడ లైసెన్సు షాపు ఉందో అక్కడే అమ్ముకోవాలి కానీ వీళ్ళు అనాధికారికంగా అనుమతులు ఇవ్వడంలో అంతర్యం ఏమిటి ప్రభుత్వం నుంచి అనుమతులు ఇవ్వమని ఆదేశాలు ఉన్నాయా అన్నదానికి అధికారుల వద్ద స్పష్టమైన సమాధానం లేకపోయింది . ఎక్సైజ్ ఎస్సై శంకర్ కు వివరణ కోరగా రోజుకు మూడు వేల రూపాయలు చొప్పున మద్యం అమ్మకాలు సాగించడానికి 11 షాపులకు అనుమతిని ఇచ్చామని ఆయన పేర్కొన్నారు.

# హిందూపురంలో రాత్రి వేళల్లో డ్రోన్ నిఘా

## బుల్లెట్ డ్రైవ్ చేస్తూ పరిశీలించిన ఎస్పీ - నేరాల నియంత్రణకు 250 సీసీ కెమెరాలు ఏర్పాటు

హిందూపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని ఉన్న హిందూపురంలో నేరాల నియంత్రణ, విచారణ ప్రక్రియలో భాగంగా హిందూపురంలో రాత్రి వేళల్లో ఏడు డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ బాబు వెల్లడించారు. హిందూపురంలో పారదర్శక పోలీస్ పాలన, సర్కిల్స్ లలో సిసి కెమెరాలు పరిశీలన కోసం ఎస్పీ స్వయంగా బుల్లెట్ డ్రైవ్ చేస్తూ డీఎస్పీ మహేష్ తో కలిసి కలియ తిరిగారు. కొట్నూరు నుంచి చిన్న మార్కెట్ సర్కిల్ వరకు పరిశీలించారు. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగిన లేదా నేరాలు చేసి నిందితులు వాహనాల్లో తప్పించుకొని వెళ్లే సమయంలో నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఎస్పీ చెప్పారు. రాబోయే మూడు నెలల్లో మూడు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సిబ్బంది కొరత కారణంగా ట్రాఫిక్ సమస్యను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



రాత్రి వేళ నేరాల నియంత్రణలో ఎస్‌పి సతీష్‌బాబు